# నిర్గమ కాండము 21వ అధ్యాయము

## సేవకుల యెడల న్యాయవిధులు

1 నీవు వారికి నియమింపవలసిన న్యాయవిధులేవనగా 2- నీవు హెబ్రీయుడైన దాసుని కొనినయెడల వాడు ఆరు సంవత్సరములు
దాసుడై యుండి యేడవ సంవత్సరమున ఏమియు ఇయ్యకయే నిన్ను విడిచి స్వతంత్రుడగును. 3 వాడు ఒంటిగా వచ్చిన యెడల
ఒంటిగానే వెళ్లవచ్చును. వానికి భార్యయుండిన యెడల వాని భార్య వానితో కూడ వెళ్లవచ్చును. 4 వాని యజమానుడు వానికి భార్య
నిచ్చిన తరువాత ఆమె వానివలన కుమారులనైనను కుమార్తెలనైనను కనినయెడల ఆ భార్యయు ఆమె పిల్లలును ఆమె యజమాని
సొత్తగుదురుకాని వాడు ఒంటిగానే పోవలెను. 5 అయితే ఆ దాసుడు - నేను నా యజమానుని నా భార్యను నా పిల్లలను ప్రేమించు
చున్నాను; నేను వారిని విడిచి స్వతంత్రుడనై పోనొల్లనని నిజముగా చెప్పిన యెడల 6 వాని యజమానుడు దేవుని(న్యాయాధిపతి)
యొద్దకు వానిని తీసికొని రావలెను, మరియు వాని యజమానుడు తలుపునొద్దకైనను ద్వార బంధము నొద్దకైనను వాని తోడుకొని
పోయి వాని చెవిని కదురుతో గుచ్చవలెను. తరువాత వాడు నిరంతరము వానికి దాసుడైయుండును. 7 ఒకడు తన కుమార్తెను దాసిగా
అమ్మినయెడల దాసులైన పురుషులు వెళ్లిపోవునట్లు అది వెళ్లిపోకూడదు. 8 దానిని ప్రధానము చేసికొనిన యజమానుని దృష్టికి అది
యిష్టురాలు కానియెడల అది విడిపింపబడునట్లు అవకాశము నియ్యవలెను; దాని వంచించినందున అన్యజనులకు దానిని అమ్ముటకు
వానికి అధికారము లేదు. 9 తన కుమారునికి దాని ప్రధానము చేసిన యెడల కుమార్తెల విషయమైన న్యాయవిధినిబట్టి దానియెడల
జరిగింపవలెను. 10 ఆ కుమారుడు వేరొకదాని చేర్చుకొనినను, మొదటిదానికి ఆహారమును, వస్త్రమును సంసారధర్మమును తక్కువ
చేయకూడదు. 11 ఈ మూడును దానికి కలుగజేయని యెడల అది ఏమియు ఇయ్యక స్వతంత్రురాలై పోవచ్చును.

**Exodus 21;*Laws respecting servants.*** 21:1 Now these *are* the judgments which thou shalt set before them.
21:2 If thou buy an Hebrew servant, six years he shall serve: and in the seventh he shall go out free for nothing. 21:3 If he came
in by himself, he shall go out by himself: if he were married, then his wife shall go out with him. 21:4 If his master have given
him a wife, and she have born him sons or daughters; the wife and her children shall be her master's, and he shall go out by
himself. 21:5 And if the servant shall plainly say, I love my master, my wife, and my children; I will not go out free: 21:6 Then
his master shall bring him unto the judges; he shall also bring him to the door, or unto the door post; and his master shall bore
his ear through with an aul; and he shall serve him for ever. 21:7 And if a man sell his daughter to be a maidservant, she shall
not go out as the menservants do. 21:8 If she please not her master, who hath betrothed her to himself, then shall he let her be
redeemed: to sell her unto a strange nation he shall have no power, seeing he hath dealt deceitfully with her. 21:9 And if he have
betrothed her unto his son, he shall deal with her after the manner of daughters. 21:10 If he take him another *wife;* her food, her
raiment, and her duty of marriage, shall he not diminish. 21:11 And if he do not these three unto her, then shall she go out free
without money.

## హింసాత్మక చర్యలకు

12 నరుని చావగొట్టినవానికి నిశ్చయముగా మరణశిక్ష విధింపవలెను. 13 అయితే వాడు చంపవలెనని పొంచియుండకయే
దైవికముగా వానిచేత ఆ హత్య జరిగిన యెడల వాడు పారిపోగల యొక స్థలమును నీకు నిర్ణయించెదను. 14 అయితే ఒకడు తన
పొరుగువానిమీద దౌర్జన్యముగా వచ్చి కపటముగా చంప లేచినయెడల వాడు నా బలి పీఠము నాశ్రయించినను వాని లాగివేసి చంప
వలెను. 15 తన తండ్రినైనను తల్లినైనను కొట్టువాడు నిశ్చయముగా మరణ శిక్ష నొందును. 16 ఒకడు నరుని దొంగిలించి అమ్మినను,
తన యొద్ద నుంచుకొనినను, వాడు నిశ్చయముగా మరణశిక్ష నొందును.

## తలిదండ్రుల ధూషకుల యెడల

17 తన తండ్రినైనను తల్లినైనను శపించువాడు నిశ్చయముగా మరణశిక్ష నొందును. 18 మనుష్యులు పోట్లాడుచుండగా ఒకడు
తన పొరుగు వానిని రాతితోనైనను పిడికిటితోనైనను గుద్దుటవలన వాడు చావక మంచము మీద పడియుండి 19 తరువాత లేచి తన
చేతికఱ్ఱతో బయటికి వెళ్లి తిరుగుచుండిన యెడల, వాని కొట్టినవానికి మరణశిక్ష విధింపబడదుగాని అతడు పనిచేయలేని కాలమునకు
తగిన సొమ్ము ఇచ్చి వాడు అతనిని పూర్తిగా బాగుచేయింపవలెను. 20 ఒకడు తన దాసుడైనను తన దాసియైనను చచ్చునట్లు కఱ్ఱతో
కొట్టినయెడల అతడు నిశ్చయముగా ప్రతిదండన నొందును. 21 అయితే వాడు ఒకటి రెండు దినములు బ్రదికినయెడల ఆ ప్రతిదండన
అతడు పొందడు, వాడు అతని సొమ్మేగదా. 22 నరులు పోట్లాడుచుండగా గర్భవతియైన స్త్రీకి దెబ్బతగిలి ఆమెకు గర్భపాతమేగాక
మరి ఏ హానియు రానియెడల హానిచేసినవాడు ఆ స్త్రీ పెనిమిటి వానిమీద మోపిన నష్టమును అచ్చుకొనవలెను. న్యాయాధిపతులు
తీర్మానించినట్లు దాని చెల్లింపవలెను. 23 హాని కలిగినయెడల నీవు ప్రాణమునకు ప్రాణము, 24 కంటికి కన్ను, పంటికి పల్లు, చేతికి

చెయ్యి, కాలికి కాలు, 25 వాతకు వాత, గాయమునకు గాయము, దెబ్బకు దెబ్బయు నియమింపవలెను. 26 ఒకడు తన దాసుని కన్నైనను తన దాసి కన్నైనను పోగొట్టిన యెడల ఆ కంటి హానినిబట్టి వారిని స్వతంత్రులుగా పోనియ్యవలెను. 27 వాడు తన దాసుని పల్లయినను తన దాసి పల్లయినను ఊడగొట్టిన యెడల ఆ పంటి నిమిత్తము వారిని స్వతంత్రులుగా పోనియ్యవలెను.

## పోట్ల గిత్తల యెడల

28 ఎద్దు పురుషునైనను స్త్రీనైనను చావపొడిచిన యెడల నిశ్చయముగా రాళ్లతో ఆ యెద్దును చావకొట్టవలెను. దాని మాంసమును తినకూడదు, అయితే ఆ యెద్దు యజమానుడు నిర్దోషియగును. 29 ఆ యెద్దు అంతకు ముందు పొడుచునది అని దాని యజమానునికి తెలుపబడినను, వాడు దాని భద్రము చేయకుండుట వలన అది పురుషునైనను, స్త్రీనైనను చంపినయెడల ఆ యెద్దును రాళ్లతో చావగొట్ట వలెను; దాని యజమానుడు మరణశిక్ష నొందవలెను. 30వానికి పరిక్రయధనము నియమింపబడిన యెడల వానికి నియమింపబడిన అన్నిటి ప్రకారము తన ప్రాణవిమోచన నిమిత్తము ధనము చెల్లింపవలెను. 31 అది కుమారుని పొడిచినను కుమార్తెను పొడిచినను ఈ విధి చొప్పున అతడు చేయవలెను. 32 ఆ యెద్దు దాసునినైనను దాసినైనను పొడిచిన యెడల వారి యజమానునికి ముప్పది తులముల వెండి చెల్లింపవలెను, మరియు ఆ యెద్దును రాళ్లతో చావకొట్టవలెను. 33 ఒకడు గోతిమీద కప్పు తీయుటవలన, లేక ఒకడు గొయ్యి త్రవ్వి దాని కప్పకపోవుటవలన, దానిలో ఎద్దయినను గాడిదయైనను పడిన యెడల 34 ఆ గోతి ఖామందులు ఆ నష్టమును అచ్చుకొన వలెను; వాటి యజమానునికి సొమ్ము ఇయ్యవలెను; చచ్చినది వానిదగును. 35 ఒకని యెద్దు వేరొకని యెద్దు చచ్చునట్లు దాని పొడిచిన యెడల బ్రదికియున్న ఎద్దును అమ్మి దాని విలువను పంచుకొనవలెను, చచ్చిన యెద్దును పంచుకొనవలెను. 36 అయితే అంతకు ముందు ఆ యెద్దు పొడుచునది అని తెలియబడియు దాని యజమానుడు దాని భద్రము చేయనివాడైతే వాడు నిశ్చయముగా ఎద్దుకు ఎద్దునియ్య వలెను; చచ్చినది వానిదగును.

***Judicial laws.*** 21:12 He that smiteth a man, so that he die, shall be surely put to death. 21:13 And if a man lie not in wait, but God deliver *him* into his hand; then I will appoint thee a place whither he shall flee. 21:14 But if a man come presumptuously upon his neighbour, to slay him with guile; thou shalt take him from mine altar, that he may die. 21:15 And he that smiteth his father, or his mother, shall be surely put to death. 21:16 And he that stealeth a man, and selleth him, or if he be found in his hand, he shall surely be put to death. 21:17 And he that curseth his father, or his mother, shall surely be put to death. 21:18 And if men strive together, and one smite another with a stone, or with *his* fist, and he die not, but keepeth *his* bed: 21:19 If he rise again, and walk abroad upon his staff, then shall he that smote *him* be quit: only he shall pay *for* the loss of his time, and shall cause *him* to be thoroughly healed. 21:20 And if a man smite his servant, or his maid, with a rod, and he die under his hand; he shall be surely punished. 21:21 Notwithstanding, if he continue a day or two, he shall not be punished: for he *is* his money. 21:22 If men strive, and hurt a woman with child, so that her fruit depart *from her,* and yet no mischief follow: he shall be surely punished, according as the woman's husband will lay upon him; and he shall pay as the judges *determine.* 21:23 And if *any* mischief follow, then thou shalt give life for life, 21:24 Eye for eye, tooth for tooth, hand for hand, foot for foot, 21:25 Burning for burning, wound for wound, stripe for stripe. 21:26 And if a man smite the eye of his servant, or the eye of his maid, that it perish; he shall let him go free for his eye's sake. 21:27 And if he smite out his manservant's tooth, or his maidservant's tooth; he shall let him go free for his tooth's sake. 21:28 If an ox gore a man or a woman, that they die: then the ox shall be surely stoned, and his flesh shall not be eaten; but the owner of the ox *shall be* quit. 21:29 But if the ox were wont to push with his horn in time past, and it hath been testified to his owner, and he hath not kept him in, but that he hath killed a man or a woman; the ox shall be stoned, and his owner also shall be put to death. 21:30 If there be laid on him a sum of money, then he shall give for the ransom of his life whatsoever is laid upon him. 21:31 Whether he have gored a son, or have gored a daughter, according to this judgment shall it be done unto him. 21:32 If the ox shall push a manservant or a maidservant; he shall give unto their master thirty shekels of silver, and the ox shall be stoned. 21:33 And if a man shall open a pit, or if a man shall dig a pit, and not cover it, and an ox or an ass fall therein; 21:34 The owner of the pit shall make *it* good, *and* give money unto the owner of them; and the dead *beast* shall be his. 21:35 And if one man's ox hurt another's, that he die; then they shall sell the live ox, and divide the money of it; and the dead *ox* also they shall divide. 21:36 Or if it be known that the ox hath used to push in time past, and his owner hath not kept him in; he shall surely pay ox for ox; and the dead shall be his own.